

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 339 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 05, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ఓటర్లు గెలిచేది ఎప్పుడు ?

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఓట్లు వేసిన ప్రజల్ని నమ్మించి మోసం చేయడం రాజకీయ నాయకులకు లక్షణంగా మారిపోయిందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.రాజకీయాల్లో ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం అంటూ ఎన్నికలప్పుడు మాత్రమే హోరాహోరీగా పోరాడుతున్నట్లు కక్షలు పెంచుకుంటున్నట్లు నటిస్తున్నారని ఎన్నికలైపోగానే రాజకీయ ప్రత్యర్థులైన నాయకులంతా ఐకమత్యంగా ఉంటూ వ్యాపార లావాదేవీలలో భాగస్వామ్యాలను కొనసాగించుకుంటూ ఓట్లేసిన ప్రజలను మరిచిపోయి అంతస్తులకు మించి ఆస్తులు సంపాదించుకుంటున్నారని మండిపడ్డారు.ప్రజా సేవను నిజాయితీతో కొనసాగిస్తామని ప్రమాణ పూర్తిగా శాసనసభ్యులుగా మంత్రులుగా ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా ప్రమాణాలు చేస్తున్న నాయకులందరూ రెప్పపాటులో దాన్ని మర్చిపోయి ప్రజలను మోసం చేస్తూ రాజకీయాలు కొనసాగిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ప్రస్తుతం రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు పైస రాజకీయాలను ఎక్కువగా పెంచి పోషిస్తున్నారని దానివల్ల ప్రజాస్వామ్యం పూర్తిగా దెబ్బతినే ఆస్కారం ఉందన్నారు.పార్టీలు మారుతున్న ప్రజా ప్రతినిధులు ప్రజా నాయకుల తీరు మాత్రం మారకపోవడం రాజకీయ విశ్వాసం కోల్పోవడమే అన్నారు.ఓటర్లు 500 కు 1000 రూపాయలకు రెండు వేల రూపాయలకు ఆశపడి ఓట్లు వేస్తున్నారని సాక్షాత్తు ఎన్నికల్లో నిలుచుంటున్న నాయకులే అడ్డగోలుగా ప్రచారాలు చేస్తున్నప్పుడు ఓటర్ల మనస్తత్వం ఓటర్ల విశ్వాసం ఓటర్ల నిజాయితీ ఎంత దిగజారిపోతుందో ఒక్కసారైనా ఆలోచించాలని గుర్తు చేశారు.మానవుల శరీరంపై ధరించే దుస్తులు మరకలు పడితే డ్రై క్లీనింగ్ చేసుకొని ఉపయోగించుకుంటామని అలాంటిది ఐదు సంవత్సరాలు మన జీవితాలను నడిపించాల్సిన

- మిగతా 2లో..






ఓటర్లు నిరంతరం ఓడిపోతూనే ఉన్నారు

ఎన్నికలప్పుడే ఓటర్లు మహానుభావులు

ఎన్నికలయ్యాక రాజకీయ నాయకులకు బానిసలా !

నాయకులు ఓటర్లను మభ్యపెడుతున్నారు

బీహార్ ఎన్నికల్లో పైసలు పంచులు అధికారికంగా ముందుగానే జరిగిపోయింది

ప్రజాస్వామ్యాన్ని పనికట్టుకొని పతనం చేస్తున్న ప్రజా ప్రతినిధులు

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బ్లాక్ మెయిల్ రాజకీయాలు నడుస్తున్నాయి

పార్టీలు మారిన ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతినిధుల తీరు మారడం లేదు

అభివృద్ధి మాటున అంధకారం సాగుతుంది

ఓటర్లు నష్టపోవడం ఓడిపోవడం మోసపోవడం న్యాయమేనా !

డాక్టర్ బరిగెల శివ

## రాష్ట్ర డిజిపిని కలిసిన ఐపీఎస్ అధికారులు

**ఐపీఎస్ కన్ఫర్డ్ అయిన సందర్భంగా రాష్ట్ర డిజిపిని కలిశారు**

**పదోన్నతి బాధ్యతను పెంచుతుంది**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర పోలీస్ శాఖలో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు ఐపీఎస్ సర్వీసును కన్ఫర్డ్ ఐన సందర్భంగా రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఐపీఎస్,సిఐడి ఎస్పి ఎస్ శ్రీనివాస్ ఐపీఎస్ మంగళవారం డిజిపి కార్యాలయానికి వెళ్లి రాష్ట్ర డిజిపికి కృతజ్ఞతలు తెలిపారు.ఐపీఎస్ అధికారులుగా పదోన్నతి పొందడం సంతోషాన్ని కల్పిస్తుండడంతో పాటు పోలీసు శాఖలో మరింత బాధ్యత పెరిగిందని రానున్న కాలంలో మరింత ఉన్నతమైన సేవలు చేయడానికి,బాధ్యతాయుతమైన సేవలు అందించడానికి దోహద పడగలవని ఆనందం వ్యక్తం చేశారు.





## జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

**చెల్లిని గెంటేసిన నీచుడు కెటిఆర్**

**రహమత్ నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్**

**హైదరాబాద్,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీ తో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి

- మిగతా 2లో..



## సత్యాన్ని సమాధి చేస్తున్నారు

నిజాయితీని బొంద పెడుతున్నారు

హైకోర్టు ఉత్తర్వులను పత్తాకు పట్టించుకోని ఎస్సై రవీందర్ సిఐ రవికుమార్

అధికార దుర్వినియోగానికి పాల్పడుతుండడం బహు నేరం

రాజకీయ నేతల "హస్తం"తో పట్టాదారుల ఉసురు పోసుకుంటున్నారు

కబ్జా నిర్మాణాలకు కాపలగా సహకరిస్తున్న ఎస్సై సీఐ

తీవ్రవాదుల కన్నా పట్టాదారులను హీనంగా చిత్రీకరిస్తున్నారు

కబ్జాలు చేస్తున్నోళ్లను కాపాడుతూ సామాన్యులను జైల్లపాలు చేస్తున్నారు

పోలీస్ స్టేషన్ ఉన్నది ప్రజలకు న్యాయం చేయడానికా సామాన్యులను జైల్లో వేయడానికా



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఓటర్లు గెలిచేది ఎప్పుడు

మొదటి పేజీ తరువాయి

నాయకులు ఎలాంటి వాళ్ళో గుర్తించకుండా ఓట్లేసి గెలిపిస్తే ఎంతటి ప్రమాదం జరుగుతుందో నేడు దేశంలో జరుగుతున్న అసాంఘిక శక్తుల ఆగడాలను రాజకీయ నాయకుల ఎత్తుగడలను ప్రజాప్రతినిధుల మోసాలను చూస్తే కొట్టొచ్చినట్లుగా తెలుస్తోందన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి పేదవానికి ఓటు హక్కును కల్పించింది వాళ్ల భవిష్యత్తును భవిష్యత్తు తరాలను నిర్మించుకోవడానికి మాత్రమే తప్ప పైసలకు తలొగ్గి తలరాతలను అమ్ముకోవడానికి కాదని గుర్తు చేశారు.రాజకీయ నాయకుల గొప్పతనం ప్రజాప్రతినిధులు మంచితనం డబ్బులు ఇవ్వకుండా ప్రలోభాలు పెట్టకుండా ప్రజలను మోసం చేయకుండా ఏ నాయకుడైతే ఏ ప్రజాప్రతినిధైతే వాళ్ల వాళ్ల చుట్టూ ప్రజల్ని ప్రజల విశ్వాసాన్ని బలంగా తిప్పుకుంటూ నిలబెట్టుకోగలుగుతారో వాళ్లే నిజమైన నాయకులని నిజమైన ప్రజాప్రతినిధులుగా గుర్తింపు పొందుతూ గర్వపడాల్సి ఉంటుందన్నారు.అలాంటి నాయకులు అలాంటి ప్రజాప్రతినిధులు నేటి రాజకీయాల్లో ఒక్కరు కూడా కనబడడం లేదన్నారు.దేశంలో బీహార్ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ముందుగానే సంక్షేమ పథకాల పేరుమీద ఎప్పుడూ లేనిది పేద ప్రజలకు 75 లక్షల మంది ప్రజలకు 10,000 రూపాయల చొప్పున అకౌంట్స్ లో డబ్బులు వేయడం రాజకీయ ఎత్తుగడల్లో భాగమేనని తీవ్రంగా విమర్శించారు.ప్రజలకు కావాల్సింది డబ్బులు కాదని ఆత్మగౌరవంతో కూడిన ప్రభుత్వాల పాలనని అలాంటిది ఎన్నికలు అనగానే డబ్బులు పంచి గ ట్టెక్కాలనుకోవడం రాజకీయ నాయకుల మూర?త్వంగా భావించాలన్నారు.ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోరులో బ్లాక్మెయిలింగ్ రాజకీయాలు జరుగుతున్నాయని ప్రజాస్వామ్యాన్ని పనికట్టుకుని పతనం చేసే ప్రయత్నంలో అధికార పార్టీ ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు అనరాని మాటలు అనుకుంటూ రాజకీయ వేడిని పుట్టిస్తుండటమే కాకుండా అబద్దాలతో రెచ్చిపోతూ అక్కరకు రాని హామీలు ఇస్తూ మరొకసారి ప్రజల్ని మోసగించే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ఎటు చూసినా ఓట్లు వేసిన ప్రజలు ఓడిపోవడం తప్ప ప్రజలకు మిగిలింది ఏం లేదని గెలిచిన నాయకులు ఓడిపోయిన నాయకులు ఎలాగూ ఎన్నికలయ్యాక ప్రజల్ని మర్చిపోక తప్పదని ముందస్తుగా ప్రజలకు గుర్తు చేశారు.ఓట్లేసిన ప్రజల్ని మోసం చేయడం రాజకీయ నాయకులకు కొత్తేమీకానప్పటికీ రాజకీయ నాయకులను ఎన్నుకొని గెలిపించుకోవడంలో ప్రజలే, ఓటర్లే,నిష్పతను ప్రదర్శించాలని,పాటించాలని కోరారు.ఓట్లు వేసిన ప్రజలు నిరంతరం ఓడిపోతున్నారని గెలిచిన నాయకులు కోట్లు దండుకుంటున్నారని ప్రజలకు సూటిగా గుర్తు చేశారు.అభివృద్ధి చాటున అంధకారం సాగుతుందని నాయకులు అంతే నాయకుల పిల్లలు అంతేనంటూ రాజకీయాలను పావులుగా వాడుకుంటూ ప్రజల జీవితాలను గాఢాంధకారమయంలోనికి నెట్టివేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ఓటర్ల అభివృద్ధి వాళ్ల నిజాయితీపై ఆధారపడి ఉంటుందని డబ్బులు తీసుకొని ఓట్లు వేయడం కన్నా ప్రజల ప్రయోజనాల కోసం ముందుచూపు జాగ్రత్తగా ఓట్లు వేయడం చాలా గొప్పతనం అన్నారు.ఎన్నికల సరళి పూర్తిగా మారాలని సబ్బండ వర్గాలకు న్యాయం జరగాలని తెలిపారు.అన్ని రాష్ట్రాలలో అదే పద్ధతి కొనసాగుతున్నది తప్ప మార్పులు ఎక్కడ సంభవించడం లేదని తేల్చి చెప్పారు.విలువలు లేని ప్రభుత్వాలు మంచి మనసు లేని నాయకులు ఓటర్ మహాశయుల మంచితనాన్ని ఆసరా చేసుకొని ఎన్నికల్లో వాడుకుంటూ వాళ్లు గెలుస్తూ ఓటర్లను ఒడగోడుతున్నారని దానివల్ల ఓటర్లు ఎప్పుడు ఓడిపోతూనే ఉన్నారు తప్ప గెలుస్తున్న దాఖలాలు లేదని గుర్తు చేశారు.గెలిచిన నాయకులు ఓటర్లను బానిసలు కన్నా హీనంగా చూస్తున్నారని అధికారం అనే అహంకారంలో ఓటర్లను పరేషాన్ చేస్తున్నారని ఓటర్లు గెలిచేది ఎప్పుడు అంటూ నాయకులను నిలదీశారు.వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఓటర్లు ప్రలోభాలకు గాని డబ్బులకు గాని లొంగకుండా నిజాయితీగా ఓట్లు వేసి ప్రజాసేవకు పాటుపడుతున్న నాయకులను గెలిపించుకున్నప్పుడు మాత్రమే ఓటర్ మహాశయులు విజయం సాధించినట్లు అవుతుందని దానివల్ల ప్రజాస్వామ్యం రాజ్యాంగం ఓటర్ మహాశయుల అభివృద్ధి కొట్టొచ్చినట్టు జరుగుతుందని ఇకనైనా గమనించి రాబోతున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి గెలిపిస్తూ రాజ్యాంగాన్ని రక్షిస్తూ ఓటర్లు గెలిచి తీరాలని ప్రత్యేకంగా గుర్తు చేశారు.

## మిర్జాగూడ ప్రమాద స్థలాన్ని సందర్శించిన డిజిపి బి.శివధర్ రెడ్డి



**చేవెళ్ల (జై భీమ్ న్యూస్)**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని మిర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి మంగళవారం ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన రోజున హైదరాబాదులో లేని కారణంగా వెంటనే అక్కడికి వెళ్లలేకపోయిన డిజిపి, నగరానికి చేరుకున్న వెంటనే మిర్జాగూడకు వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక పోలీసు అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. తదుపరి, చికిత్స పొందుతున్న బాధితులను స్థానిక ఆసుపత్రిలో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సహాయక చర్యలలో గాయపడిన చేవెళ్ల సీఐ భూపాల శ్రీధర్ను కూడా పరామర్శించారు. డిజిపి బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు జాగ్రత్తగా, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను పాటించాలి. రోడ్డు భద్రత అందరి బాధ్యత. రాబోయే నెలలో రాష్ట్రవ్యాప్తంగా 'ఎరివే అలివే ' పేరుతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ప్రారంభించనున్నాము," అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు కలిసి పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. డిజిపి వెంట శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం. భగవత్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తదితర ఉన్నతాధికారులు ఉన్నారు.

## యుడైస్ంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం

**పాల్గొన్న హనుమకొండ జిల్లా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, సిఆర్పిలు**






**హన్మకొండ, నవంబర్ 4 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలోని అన్ని పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్పీస్) ఎంపికైన ఉపాధ్యాయులకు ఒకరోజు యుడైసం డేటా క్యాప్చర్ ఫార్మాట్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, లస్కర్ బజార్లో విజయవంతంగా పూర్తిచేయబడింది. శిక్షణలో భాగంగా యుడైస్ (యూడిఎస్ఈం) లోని పాఠశాల ప్రొఫైల్, విద్యార్థుల ప్రొఫైల్, ఉపాధ్యాయుల ప్రొఫైల్ వంటి విభాగాలను ఇంటరాక్టివ్ స్మార్ట్ ప్యానెల్ సహాయంతో వివరించారు. ప్రతి పాఠశాల నుంచి సక్రమంగా డేటా సేకరణ జరిగి, రాష్ట్ర స్థాయిలో ఖచ్చితమైన విద్యా గణాంకాలు లభించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ బి. మహేష్, కమ్యూనిటీ మొబిలైజింగ్ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస స్వామి, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ రఘు చంద్రరావు, అసిస్టెంట్ ప్రోగ్రామర్ వినయ్ కుమార్, టెక్నికల్ పర్సన్ రాజు పాల్గొని మార్గదర్శక సూచనలు అందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు, ఉపాధ్యాయులు ఈ శిక్షణలో సక్రియంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ టెక్ట్బుక్స్ పంపిణీ కార్యక్రమం

**ఎల్లాపూర్ జెడ్పి హైస్కూల్లో అభ్యర్థులకు పుస్తకాలు అందజేత**

**హసన్పర్తి, నవంబర్ 4 (జై భీమ్ న్యూస్)**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నమోదు అయిన 2025%-%2026 విద్యా సంవత్సరానికి చెందిన ఓపెన్ టెన్త్, ఇంటర్ అభ్యర్థులకు టెక్ట్బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జెడ్పి హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యులు మరియు అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూట్ కోఆర్డినేటర్ పుల్ల. సంపత్ ఆదేశాల మేరకు, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎమ్ సాల్మన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మొత్తం 30 మంది ఓపెన్ టెన్త్, ఇంటర్ అభ్యర్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎమ్ సాల్మన్ రెడ్డి మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి జీవితానికి దిశానిర్దేశం చేసే దీపంలాంటిది. అందువల్ల పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు జి.వి. ప్రసాద్, ముంతాజ్ అలి, రజితా దేవి, అలాగే అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలి

**డాక్టర్ అనితా రెడ్డి, ట్రిబ్యునల్ కోర్టు మెంబర్**




**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్. అనితా రెడ్డి, హన్మకొండ లోని జిల్లా పరిషత్తు ఆవరణలోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను సందర్శించి అందులో వయో వృద్ధులకోసం ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ క్లినిక్, లీగల్ ఎయిడ్ క్లినిక్ ఎలా నడుస్తుందో పరిశీలించి అడిగి తెలిసికున్నారు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు అథారిటీ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం లీగల్ సలహాలు, సూచనలు కోసం సంప్రదించడానికి నియమించిన పారా లీగల్ వాలంటీర్ ఉపెందర్ ని ఎన్ని కేసులు వచ్చాయి, సలహాలు, సూచనలకోసం ఎంత మంది వచ్చారు, కౌన్సిలింగ్ కి ఎంత మంది వచ్చారు, అన్న వివరాలు అడిగి తెలిసికున్నారు. ఈ సందర్భంగా డాక్టర్. అనితా రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో అందిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ, ఉచిత న్యాయ సలహాల కేంద్రాన్ని వినియోగించుకోవాలని అన్నారు, వృద్ధులకు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు వరం అన్నారు. జిల్లాలోని ట్రిబ్యునల్ కోర్టుకు వస్తున్న కేసులు పని చేస్తూన్న తీరును డాక్టర్ అనితా రెడ్డి వివరించారు , ఇక ముందు కూడా సీనియర్ సిటిజన్స్ కోసం మరింతగా పనిచేయాల్సిన విషయాల గురించి చర్చించు కోవడం జరిగింది, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు ద్వారా వృద్ధులకు మరిన్ని సేవలు అందిద్దాం అని, సీనియర్ సిటిజన్స్ చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిద్దాం అని, అన్నీ డిపార్ట్మెంట్స్ కన్వర్జెన్సితో వయోవృద్ధుల కోసం పని చేద్దాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ ఉష, పారా లీగల్ వాలంటీర్ ఉపెందర్,వాణి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

మొదటి పేజీ తరువాయి

పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్స్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

## పి.డి.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి






**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

మహాసభల లోగో ఆవిష్కరించిన ప్రొఫెసర్.కాత్యాయని విద్మహే బ్యూరో చీఫ్ వరంగల్. నవంబర్ 4 డిసెంబర్ 10,11,12 తేదీల్లో జరిగే పి.డి.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మహాసభ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిడిఎస్.యూ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు,ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మైసా. శ్రీనివాస్ మాట్లాడుతూ.. చారిత్రాత్మక పోరాట వారసత్వం ఉన్న పిడిఎస్ యూ రాష్ట్ర మహాసభలు ఉద్యమాల కేంద్రం వరంగల్ జిల్లాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్య పేదలకు మరింత దూరం అవుతుందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందకుండా ప్రభుత్వాలు తమ విధానాలనురూపొందించుకుంటున్నాయన్నారు. పాలకులు కార్పొరేట్, పెట్టుబడే దారులకు ఊడిగం చేసేందుకే ప్రభుత్వా లను నడుపుతున్నాయన్నారు. ప్రభుత్వ విద్యారంగం ధ్వంసం అవుతుందని అనేక పాఠశాలలు కళాశాలలు యూనివ ర్సిటీలు మూసివేత గురి అవ్వడమే దీనికి తార్కాణం అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోనే ఉన్న చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ ప్రైవేటుప రం అయ్యాయని, విద్యా రంగాన్ని కూడా పూర్తిగా ప్రవేట్ పరం చేసేందుకు నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకొ చ్చిందన్నారు. దీంతో దేశంలోని ప్రతిష్టా త్మక యూనివర్సిటీలలో కోర్స్ ఫీజులు ఎగ్జామినేషన్ ఫీజులు పెరిగి ఆర్థిక భారం తో విద్యార్థులు ఉన్నత చదువులకు దూ రం అవుతున్నారన్నారు. విద్యార్థుల మెదలను కలుషితం చేయడం కోసం పాఠ్యాంశాల్లోమూఢనమ్మకాలను,మతోన్మాదం ను చెప్పిస్తుందన్నారు. ఎన్సీఈఆర్టీ పాఠ్యాంశాల్లో గాంధీని చంపిన గాడ్సే పాఠాలను తీసివేయడం చరిత్ర వక్రీకరణ లో భాగమే అన్నారు. ప్రపంచంలో వివిధ దేశాల్లో విద్యార్థులు యువకులు విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పో రాటాలు నడుస్తున్నాయన్నారు. విద్యార్థు ల పోరాటాలతో ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్ శ్రీలంక నేపాల్ లాంటి దేశాల్లో ప్రభుత్వా లే కూలిపోయాయని అన్నారు. అంతర్జా తీయ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తితో దేశం విద్యార్థులోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,రంగవల్లి కోలాశంకర్, దుస్సా చేరాలు లాంటి ఎందరో విద్యార్థి అమరవీరుల త్యాగంతో పురుడోసు కున్న పిడిఎస్ యూ సంస్థ విద్యార్థుల ఉద్యమా న్నీ తీవ్రతరం చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అధి కారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కనీసం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ కూడా విద్యార్థులకు ఇవ్వకుండా మొండిగా వ్యవహరిస్తుం దన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు డిసెం బర్ 10 10న ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ముందు బహిరంగ సభ,11 ,12 తేదీల్లో అబ్నుస్ ఫంక్షన్ హాల్లో జరిగే ప్రతినిధుల సభలను జయప్రదం చేయాలని విద్యా ర్థులకు,మేధావులకు, ప్రజాస్వామ్యవాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్ యూ జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, డాక్టర్ రాజేష్, పిడిఎస్ యూ వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మత్రి మహేష్,సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పి.డి.ఎస్.యూ మాజీ నాయకులు బాలరాజు,బండి కోటేశ్వర్,అనిల్ రాజేష్, ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు






6 PHD46355 Mr. Kommu Shekar S/o. Kommu Anjaiah | Public Administration | Capacity Building of Municipal Corporators and Councillors Towards Urban Good Governance: A Study of Telangana State | Prof. Y Pardhasaradhi Dept. of Public Admin., OU., Hyd. (31/08/2018)

Addl.Controller of Examinations (Confidential)



**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వై. పార్థసారథి గారి మార్గదర్శకత్వంలో "మునిసిపల్ కార్పొరేటర్లు మరియు కౌన్సిలర్ల సామర్థ్య వృద్ధి %-%అర్బన్ గుడ్ గవర్నెన్స్ దిశగా తెలంగాణ రాష్ట్ర అధ్యయనం" అనే అంశంపై విశ్లేషణాత్మక పరిశోధన చేసి ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ బిరుదును పొందినందుకు కొమ్ము శేఖర్ మాదిగ అభినందనలందుకుంటున్నారు. సామాజిక న్యాయం, సమానత్వ సాధనలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ప్రేరణతో ఏర్పడిన మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) లో కీలక నాయకుడిగా ఎదిగిన శేఖర్, ఓయూ అధ్యక్షుడిగా, పలు జిల్లాలకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించి, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా సేవలందిస్తున్నారు. సూర్యాపేట జిల్లా,సూర్యాపేట మండలం,యర్కారం గ్రామానికి చెందిన శేఖర్ మాదిగ, కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించిన తల్లిదండ్రులు అంజయ్య%-%సరోజ దంపతుల పుత్రుడు. చిన్ననాటి నుంచే విద్యపై అపారమైన ఆసక్తి కనబరచిన ఆయన, ఐదవ తరగతి వరకు స్వగ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఆపై ఎల్.బి.నగర్లో పదో తరగతి వరకు, ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తరువాత నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడగా, విద్యార్థి నాయకుడిగా అగ్రశ్రేణిలో నిలబడి తన పోరాటంతో అందరి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో పీజీ పూర్తి చేసి, ఉన్నత విద్యలో ప్రతిభ చాటారు.విద్యతో పాటు సామాజిక ఉద్యమాల పట్ల తన అంకితభావాన్ని కొనసాగిస్తూ పీహెచ్‌డీ పరిశోధనలోనూ విశిష్టత సాధించారు. డాక్టరేట్ బిరుదు అందుకున్న అనంతరం తన జీవిత స్ఫూర్తి, దారిదీపుడైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిని వారి నివాసంలో ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఆశీర్వాదం పొందారు. పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడంలో మార్గనిర్దేశం చేసిన గురువర్యులు ప్రొఫెసర్ వై. పార్థసారథి గారికి,అలాగే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలోని అధ్యాపకులు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చిన్నతనంలో కూలీ పనులు చేస్తూ, మరోవైపు సామాజిక న్యాయం, సమానత్వం సాధన కోసం దండోరా ఉద్యమంలో నిబద్ధతతో పనిచేసిన శేఖర్, విద్యను ఆయుధంగా మార్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం యువతకు స్ఫూర్తిదాయకం. ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపక వర్గం, విద్యార్థి సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు డా.కొమ్ము శేఖర్ మాదిగ గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# పంటల నష్టం వివరాలను త్వరగా నమోదు చేయండి





**దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వంతెన, వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం, రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో వేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. అక్కడినుండి ముప్పారం గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్లు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలియజేశారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను, పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని , అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనాల నివేదికను అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని , రిజర్వాయర్ కెపాసిటీ, అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యం, ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతోనే జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలుస్తారు

**పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**
**ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలతో జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం**



**ఆత్మకూర్ జై భీమ్ న్యూస్:-**


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతోనే జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలతో,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ సూచనల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంగళవారం వెంగళరావు నగర్, ఎర్రగడ్డ, జవహర్ నగర్ కాలనీలోని బూతుల పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి,మరియు యూత్ కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి విస్తృత స్థాయి ప్రచారం చేసారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గత పదేళ్లు పాలించినా బిఆర్ఎస్ పార్టీ స్థానిక ప్రజలకు నీళ్లు, డ్రైనేజ్, విద్యుత్ సమస్యలతో నానా ఇబ్బందులకు గురి అవుతున్నారనీ అన్నారు. అభివృద్ధి చెయ్యకుండా ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ సిగ్గులేకుండా మళ్ళీ ఏ మొహం పెట్టుకొని ఓట్ల కోసం తిరుగుతున్నారని దుయ్యబట్టారు.బిఆర్ఎస్ ఆనాడు మైనారిటీ ప్రజలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేదు కానీ నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అడ్డుపడడం చాలా దూరదృష్టకరని అన్నారు.తెలంగాణ బీసీ బిడ్డలు ఈ రెండు పార్టీలను తన్ని తరమాలని ప్రజలకు పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అభివృద్ధి,సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే అని జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రేగుల రాజు,క్రాంతి స్థానిక, సాగర్, సతీష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రెడ్డి

**స్వచ్ఛమైన పాఠశాలలు 5.0 కార్యక్రమం ప్రారంభం**
**పాఠశాలల పరిశుభ్రత, సుందరీకరణ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం**




**హనుమకొండ, నవంబర్ 4 (జై భీమ్ న్యూస్)**



అడిషనల్ జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు అందించారు. కార్యాలయ పనితీరు వేగవంతంగా, పారదర్శకంగా కొనసాగించాలంటూ సూచించారు. తదుపరి ఆయన ఆధ్వర్యంలో స్వచ్ఛమైన శుభ్రమైన పాఠశాలలు 5.0" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 31 నుండి నవంబర్ 25, 2025 వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు కానుంది. విద్యార్థుల్లో పరిశుభ్రత, పర్యావరణ అవగాహన పెంపొందించడం, పాఠశాలల సుందరీకరణ చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యం.

**కార్యక్రమం ముఖ్యాంశాలు...**

పాఠశాల భవనాలు, మైదానాలు, పరిసర ప్రాంతాల్లో చెత్త తొలగింపు, మురుగు కాల్వల శుభ్రపరచడం, పాడైన ఫర్నిచర్, పాత పుస్తకాలు, ఉపయోగం లేని సామగ్రి తొలగింపు, గోడలపై పెయింటింగ్‌లు, స్లోగన్లు, తోటల ఏర్పాటు, నీరు నిల్వ లేకుండా చర్యలు

**పాఠశాల ఆవరణలో చేపట్టవలసిన చర్యలు....**

మురుగు కాల్వల శుభ్రత, నీరు నిల్వ లేకుండా చూడడం, తోటల పెంపకం, టాయిలెట్ల పరిశుభ్రత, తాగునీటి సదుపాయాల పరిశీలన, విద్యార్థులతో పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టనున్నారు.

**రోజువారీ ప్రణాళికలలో....**

నవంబర్ 1: పాఠశాల కమిటీలతో సమావేశం

నవంబర్ 2: శుభ్రతా కార్యక్రమాల ప్రారంభం

నవంబర్ 3: విద్యార్థుల చిత్రలేఖన ప్రదర్శనలు

నవంబర్ 4: టాయిలెట్, పరిసర పరిశీలన

నవంబర్ 17: మిడ్‌డే మీల్ ప్రాంత పరిశీలన

నవంబర్ 25: మైదానాల సుందరీకరణ, వాల్ పెయింటింగ్

డిసెంబర్ 5: ఉత్తమ పరిశుభ్ర పాఠశాలలకు అవార్డుల ప్రదానం.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా పాఠశాలలు రాష్ట్రానికి పరిశుభ్రతలో ఆదర్శంగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## విద్యార్థులతో కాళ్లు పట్టించుకున్న టీచర్‌పై సస్పెన్షన్ వేటు

### బందపల్లి గిరిజన గురుకుల పాఠశాలలో ఘటన : ఐటీడీఏ పీఓ చర్య

**ములుగు, నవంబర్ 4 (జై భీమ్ న్యూస్)**



మెళియపుట్టి మండలం బందపల్లి గిరిజన గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న అప్రతిష్ఠకర ఘటనతో జిల్లా విద్యా వర్గాల్లో కలకలం రేగింది. అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సుజాత సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థినులతో తన కాళ్లు నొక్కించుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారులు సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే విచారణకు ఆదేశించగా, విచారణ అనంతరం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ జగన్నాథ్ ఆమెను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులను గౌరవంగా, సమాన హక్కులతో చూడాల్సిన ఉపాధ్యాయురాలు ఇలాంటి వ్యవహారానికి పాల్పడటం తీవ్రంగా ఖండించదగ్గదని అధికారులు పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మల్లంపల్లి కెనాల్ వద్ద రహదారి మూసివేత.. డ్రైవర్లు జాగ్రత్త

### ఒకరోజు ట్రాఫిక్ మార్గ మార్పు.. ఎన్.హెచ్ ఏఈ చైతన్య సూచనలు

**ములుగు, నవంబర్ 4 (జై భీమ్ న్యూస్)**



మల్లంపల్లి సమీపంలోని ఎస్.ఆర్.ఎస్.పీ. కెనాల్ వద్ద జాతీయ రహదారి (ఎన్.హెచ్) పై వంతెన నిర్మాణ పనుల కారణంగా రేపు బుధవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు నేషనల్ హైవేస్ అసిస్టెంట్ ఇంజనీర్ చైతన్య తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నందున వాహన రాకపోకలతో ఇబ్బందులు తలెత్తకుండా ఈ చర్య తీసుకున్నట్లు ఆయన వివరించారు. ప్రత్యామ్నాయ మార్గాలు – ములుగు నుండి హనుమకొండ వెళ్తున్న భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా ప్రయాణించాలి, ములుగు నుండి హనుమకొండ వెళ్తున్న చిన్న వాహనాలు భూపాల్‌నగర్ మీదుగా వెళ్లాలి, హనుమకొండ నుండి ములుగు వెళ్తున్న భారీ వాహనాలు గూడెపాడు వయా పరకాల మీదుగా ప్రయాణించాలి, చిన్న వాహనాలు శ్రీనగర్, భూపాల్‌నగర్ మీదుగా ములుగు వెళ్లవచ్చు. కెనాల్ వద్ద రహదారి పనులు పూర్తయ్యే వరకు డ్రైవర్లు, ప్రయాణికులు ట్రాఫిక్ నియమాలు పాటించి సహకరించాలని ఏఈ చైతన్య విజ్ఞప్తి చేశారు. ఒక్కరోజు అసౌకర్యం ఉన్నా, నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత రహదారి మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై బోరబండలో సమీక్షలు నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్, బోరబండ)**






జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్‌లో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన క్షేత్ర స్థాయి సమీక్షలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, ఉప ఎన్నికల ఇంచార్జ్ నాయిని. రాజేందర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ బలోపేతం, ప్రచార వ్యూహాలు, బూత్ వారీగా సమన్వయం తదితర అంశాలపై సూచనలు చేశారు. ప్రజలతో ప్రత్యక్షంగా కలిసిపోతూ, సమస్యలను తెలుసుకుంటూ ప్రచారం కొనసాగించాలని సూచించారు. తనదైన శైలిలో ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తూ, ప్రతీ ఓటరిని కాంగ్రెస్ వైపు ఆకర్షించేలా సమర్థవంతమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు. ఈ రోజు ప్రచారం కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, సయ్యద్ విజయశ్రీ రజాలి, పోతుల శ్రీమాన్ మాజీ కార్పొరేటర్ బోడ డిన్న నాయకులు పాల్గొన్నారు.

# సత్యాన్ని సమాధి చేస్తున్నారు

### నిజాయితీని బొంద పెడుతున్నారు
### హైకోర్టు ఉత్తర్వులను పత్తాకు పట్టించుకోని ఎస్సై రవీందర్ సిఐ రవికుమార్
### అధికార దుర్వినియోగానికి పాల్పడుతుండడం బహు నేరం
### రాజకీయ నేతల "హస్తం"తో పట్టాదారుల ఉసురు పోసుకుంటున్నారు
### కబ్జా నిర్మాణాలకు కాపలగా సహకరిస్తున్న ఎస్సై సీఐ
### తీవ్రవాదుల కన్నా పట్టాదారులను హీనంగా చిత్రీకరిస్తున్నారు
### కబ్జాలు చేస్తున్నోళ్లను కాపాడుతూ సామాన్యులను జైల్లపాలు చేస్తున్నారు
### పోలీస్ స్టేషన్ ఉన్నది ప్రజలకు న్యాయం చేయడానికా సామాన్యులను జైల్లో వేయడానికా

**కేయూ జై భీమ్ న్యూస్:-**



నిజాయితీ పట్ల చిత్తశుద్ధితో పనిచేయాల్సిన పోలీస్ అధికారులు అక్రమాలకు సంబంధించిన భూకబ్జాలను నిజాయితీగా చిత్రీకరించడం కోసం ఎంతలా తాపత్రయపడుతున్నారో కాకతీయ బాలమిత్ర పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రవికుమార్ ఎస్సై రవీందర్ గుండ్ల సింగారం గ్రామంలోని సర్వేనెంబర్ 1/1 ముస్లిం పట్టదారులకు చెందిన భూమిని కబ్జాలు పెడుతున్న భూ ఆక్రమణదారులైన బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాల్ రావులకు సహకరిస్తున్న తీరు పోలీస్ వ్యవస్థకు తలవంపులు తీసుకొస్తున్నప్పటికిని పోలీస్ ఉన్నతాధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తుండడం పైగా అక్రమ కేసులు కడుతున్న ఎస్సై సీఐని ప్రోత్సహిస్తుండడం పోలీసు వ్యవస్థలో ఎన్నడూ చూడని ఘోరంలా కనిపిస్తుంది. బత్తిని చిన్న వెంకటయ్య బత్తిని రమణమ్మలు పట్టదారుల వద్ద కొనుగోలు చేసిన జాయింట్ రిజిస్టర్ డాక్యుమెంట్ 4851/1981 కు చెందిన విస్తీర్ణంనకు గాను తప్పుడుగా నమోదు చేయబడిన పహానిలపై రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం ఏ/1888/2016 దివి15/09/2017 కు గాను ఇరువర్గాల మధ్య విచారణ జరిపి పట్టదారులమైన మాకు అనుగుణమైనటువంటి ఆర్డర్ను మంజూరు చేస్తూ తప్పుడుగా నమోదు చేయబడిన పహానిలను సవరణ చేయుట కొరకు ఉత్తర్వులు మంజూరు చేసినారు. బత్తిని చిన్న వెంకటయ్య బత్తిని రమణమ్మ బత్తిని శ్రీనివాసరావులు డబ్లుపి నెంబర్ 20651/2019 ప్రకారం హైకోర్టులో కేసు వేసిన అట్టి కేసు ప్రస్తుతం పెండింగ్లో ఉండగా అదే డాక్యుమెంట్ ఆధారంగా టాంపరింగ్ చేయబడిన పహాని 1/6కుగాను మున్సిపల్ అధికారుల పుణ్యమా అని నాలుగు బిల్డింగ్ అనుమతులు మంజూరు చేసినందున అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. బతిని శ్రీనివాసరావు అక్రమంగా సృష్టించుకున్న హద్దులేని సాదా పేపర్ గాను 1/ ఏ పాస్ పుస్తకమును జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రొసీడింగ్ నెంబర్ ఈ5/1099/2015 దివి25/02/2017అట్టి పాస్ పుస్తకాన్ని పూర్తిగా రద్దు పరచగా బత్తిని శ్రీనివాసరావు డబ్ల్యూపీ నెంబర్8464/2017 ప్రకారం హైకోర్టులో కేసు వేసినాడు ప్రస్తుతం అట్టి రెండు కేసులు హైకోర్టులో పెండింగ్లో ఉండగా మరల మున్సిపల్ అధికారులు కోర్టు కేసులను పట్టించుకోకుండా నిజ వాస్తవమైన ఆధారాలను పరిశీలించకుండా కలెక్టర్ , జెసి, ఆర్డీవో, ఎమ్మార్వోల ఆర్డర్లను పరిశీలించకుండా 1/ ఏ ను సూచిస్తూ అక్రమంగా బిల్డింగ్ అనుమతులు మంజూరు చేయడంతో బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాల్ రావు మరలా మోఖాపైకి వచ్చి అక్రమంగా భూ కబ్జాలకు పాల్పడుతూ మున్సిపల్ అధికారులచే అక్రమంగా పొందుకున్న బిల్డింగ్ అనుమతులకు పోలీస్ అధికారుల సహకారం తీసుకొని పట్టాదారులమైన మాపై బీభత్సమైన బెదిరింపులకు గురి చేస్తూ కేయూ ఎస్సై బొజ్జ రవీందర్ సిఐ రవికుమార్ విచక్షణారహితంగా వేధిస్తూ అక్రమంగా కేసులు కడుతుండడాన్ని భరించలేక హైకోర్టును ఆశ్రయించబడిన డబ్ల్యూ పి నెంబర్ 18950/2025 దివి7/7/2025 న హైకోర్టు న్యాయమూర్తి ఇరు వర్గాల వాదోప వాదనలు విని భూహక్కుదారులకు జరుగుతున్న అన్యాయం పట్ల తీవ్రమైన అసహనం,ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎస్సై సీఐలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముస్లిం భూపట్టదారులు ఇబ్బందులకు గురి చేయకూడదని స్వయాన రాష్ట్ర డిజిపి కార్యాలయానికి కఠినమైన ఆంక్షలుతో కూడిన ఉత్తర్వులను ఇవ్వగా రాష్ట్ర డిజిపి కార్యాలయం వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయానికి కేయూ ఎస్సై, సిఐ పట్టాదారులపై కక్ష కట్టిన విధానం పట్ల పట్టాదారులకు చేస్తున్న అన్యాయాన్ని గుర్తించి మెమోలు జారీ చేస్తూ వివరాలతో కూడిన విచారణతో కూడిన లిఖితపూర్వకమైన సమాధానం చెప్పవలసిందిగా మెమో సీఎన్ నెంబర్99/సీపి-క్యాంపు/డబ్ల్యూ ఆర్ ఎల్/2025 దివి04/07/2025 జారీ చేయగా వాటిని రిసీవ్డ్ సంతకాలతో తీసుకున్న ఎస్సై, సీఐ,వరంగల్ పోలీస్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా సమాధానం చెప్పాల్సింది పోయి. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ హైకోర్టును ఆశ్రయించిన పట్టాదారులను కఠినాతి కఠినంగా అక్రమ కేసులో ఇరికించి క్రైమ్ నెంబర్ 578/2025, దివి 23/09/2025 అండర్ సెక్షన్ 329(3) 324(2) 351(2)రె డ్విత్3(5) పలు సెక్షన్స్ కింద కేసు నమోదు చేసి దివి27/09/2025 పోలీస్ స్టేషన్కు పిలిపించి నోటీసు జారీ చేసి దివి 03/10/2025 మరల పోలీస్ స్టేషన్కు పిలిపించే ప్రయత్నంలో భాగంగా ఎస్సై రవీందర్ చాలాసార్లు ఫోన్ చేసి చివరకు సినీ పక్కిలో ఇరువురి టవర్ లొకేషన్స్ పెట్టుకొని తీవ్రవాదులను,దోపిడి దొంగలను అరెస్టు చేసినట్లుగా తన సిబ్బందిని పట్టుకొని వాళ్ల వద్దకు వెళ్లి బలవంతంగా అరెస్టు చేసి మధ్య రాత్రి వేళ 14 రోజుల రిమాండ్ అంటూ కోర్టుకు హాజరు పరిచినాడు. ఈ విధంగా హైకోర్టులో పెండింగ్లో ఉన్న కేసులకు గాను అనుమతులు మంజూరు చేస్తున్న మున్సిపల్ అధికారుల వల్లనే తీవ్రమైన గొడవలు జరుగుతున్నాయని పట్టదారులు ఆందోళన చెందుతున్నారు. సదరు భూ కబ్జాదారులు బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాల్ రావులు కోర్టు కేసులను ప్రస్తావించకుండా అక్రమంగా బిల్డింగ్ అనుమతులు తెచ్చుకుంటూ మున్సిపల్ పోలీస్ అధికారుల అండదండలతో పాటు భూకబ్జాదారులు అందరూ ఏకమై అడ్డదారిలో అక్రమ పద్ధతిలో మా పట్టా భూమిని కబ్జాలు పెట్టుటకు కుట్రలు పన్నుతున్నారని పట్టదారులు ఆవేదన చెందుతున్నారు. నిజమైన వాస్తవాలను పసిగట్టకుండా కేయూ పోలీస్ అధికారులు అక్రమంగా కేసులు కడుతుండడం పట్టదారులు జీర్ణించుకోలేకపోతున్నారు.

ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన ఎస్సై రవీందర్ సిఐ రవికుమార్ భూ కబ్జాదారులకు సహకరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో భూపట్టాదారులైన ముస్లిం కుటుంబ సభ్యులపై ఇప్పటివరకు సుమారు ఐదు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పట్టాదారులు తెలుపుతున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు ఎస్సై సీఐ సామాన్య పట్టదారుల పట్ల ప్రవర్తిస్తున్న కఠినమైన వ్యతిరేక విధానాన్ని పసిగట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూకబ్జాదారులకు సహకరిస్తున్న ఎస్సై రవీందర్ సిఐ రవికుమార్ లను సస్పెండ్ చేయాల్సింది పోయి అదే పోలీస్ స్టేషన్లో అధికారులుగా కొనసాగిస్తూ భూహక్కుదారులు భూపట్టదారుల జీవితాలతో చెలగాటలాడుతున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏ పోలీస్ స్టేషన్లో జరగని వింత భూకబ్జా కేయూ బాలమిత్ర పోలీస్ స్టేషన్లో జరుగుతుండడానికి ప్రధానమైన కారణం ఎస్సై రవీందర్ సిఐ రవికుమార్ భూకబ్జాదారులకు వంత పాడుతూ సహకరిస్తూ కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ రాజకీయ పైరవీలు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయంటూ పట్టాదారులను బెదిరిస్తుండడమే కాకుండా భూపట్టాదారులని భూకబ్జాదారులుగా చిత్రీకరిస్తూ చివరకు జైలుకు పంపే వరకు నిద్రాహారాలు మాని కక్ష కట్టిన తీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని పోలీసు వ్యవస్థ పై తీరని మచ్చ వేస్తుందని పట్టదారులు వేదన పడుతున్నారు. నిజాయితీగా కేసులు కట్టామని ప్రలోబాలు పలుకుతున్న ఎస్సై సీఐ వివరాలను పత్రికాముఖంగా వెల్లడించడానికి ఎందుకు జంకుతున్నారని పట్టాదారుల కుటుంబాలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. భూపట్టాదారులపై కక్ష కట్టి కఠినమైన కేసులు పెట్టిస్తున్నాడని పట్టాదారులు తలబాదుకుంటున్నారు. వరంగల్ పశ్చిమ లో సుమారుగా 30 వేల మంది ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఉన్న పాటుగా ఓట్లు వేసి గెలిపించారు. వర్ధన్నపేటలో సుమారుగా 15000 మంది ముస్లింలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించగా వరంగల్ పశ్చిమలో వర్ధన్నపేట నియోజకవర్గంలో ఏ విధమైనటువంటి సంబంధంలేని వ్యక్తులైన బతిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాల్ రావులు పట్టాదారుల ఉసురు పోసుకుంటూ భూకబ్జాలకు పాల్పడుతుంటే ముస్లిం పట్టాదారులను కాపాడాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అక్రమంగా ఐదు కేసులు పెట్టించారని ముస్లిం కుటుంబాలు వేదన పడుతున్నారు. సత్యాన్ని సమాధి చేస్తూ నిజాయితీని నిండా ముంచుతూ న్యాయాన్ని నాశనం చేస్తున్న కేయు ఎస్సై బొజ్జ రవీందర్ సిఐ రవికుమార్ లపై పోలీసు ఉన్నతాధికారులు రాష్ట్ర డిజిపి కార్యాలయం నుండి వచ్చిన హైకోర్టు ఉత్తర్వులకు అనుకూలంగా కఠినమైన చర్యలు చేపట్టి పోలీస్ స్టేషన్ను రక్షించడంతోపాటు సామాన్య ముస్లిం పద్దదారులకు రక్షణ కల్పించి నిజాయితీని చాటుకోవాలని వేడుకుంటున్నారు. కేయూ పోలీస్ స్టేషన్లో విచిత్రమైన కేసులు కడుతున్న పోలీస్ అధికారులు భూకబ్జాదారులకు సహకరిస్తున్న తీరును చూస్తుంటే ప్రజాసేవను పూర్తిగా మర్చిపోయి పైస వ్యాపారానికి పాకులాడుతున్నట్లుగా ఉందని స్టేషన్ పరిధిలోని ప్రజలు విపరీతమైన నిందలు వేస్తున్నారు. ఇలా అక్రమాలను సక్రమం చేస్తూ పట్టదాలను వేధిస్తున్న అధికారులను శిక్షిస్తారా చర్యలు తీసుకుంటారా ప్రోత్సహిస్తారా ఉన్నత అధికారులే సమాధానం చెప్పాలని ప్రజలు కోరుతున్నారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు వాస్తవాలను గ్రహించి నిజమైన ఆధారాలు నిజమైన భూహక్కులు ఎవరికి కలిగి ఉన్నవో వాళ్ల వైపు సహకరించాలని భూపట్టాదారులు కోరుతున్నారు. అక్రమంగా కేసులు కట్టిన ఎస్సై బొజ్జ రవీందర్ పత్రికా ముఖంగా బహిరంగ చర్చకు రావాలని పట్టాదారులు సవాల్ విసురుతున్నారు.

**కబ్జా భూమిలో కసాయి పత్రాలు త్వరలో..**



## మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం

### ఏఎచ్‌టియు, ఆరోగ్యశాఖ సంయుక్తంగా హసన్‌పర్తి పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమం

**హన్మకొండ, నవంబర్ 4 (జై భీమ్ న్యూస్)**






హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్, సైబర్ నేరాలు వంటి సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమం హాసన్ పర్తి మండల ఎఫ్ఎంఎం కొ ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎఫ్.ఎం.ఎం. ఎస్.ఎస్.ఎస్. ఎన్.జి.ఓ ఆధ్వర్యంలో, షేర్ ఎన్.జి.ఓ సహకారంతో నిర్వహించగా, ఏఎచ్‌టియు (ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్), వరంగల్ కమిషనరేట్ బృందం పాల్గొంది. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఏఎచ్‌టియు ఇన్‌స్పెక్టర్ జె. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బలవంతపు శ్రమ, చైల్డ్ లేబర్, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు వంటి అంశాలు సమాజానికి హానికరమైనవి. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకొని, ఇలాంటి సంఘటనలను అరికట్టడంలో పోలీసులు, ప్రజలు కలిసి పనిచేయాలి అన్నారు. అలాగే ఆయన అత్యవసర సేవల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లను వివరించారు. మహిళల సహాయ హెల్ప్‌లైన్: 1091 / 181, చైల్డ్ హెల్ప్‌లైన్: 1098 / 112, డయల్-100: పోలీసు అత్యవసర సేవలకు, సైబర్ నేరాల హెల్ప్‌లైన్: 1930. ఈ సందర్భంగా మండల వైద్యారోగ్యాశాఖధికారి రామ్ భార్గవ్ మాట్లాడుతూ ు సమాజంలోని ప్రతి వ్యక్తి మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు వంటి దుష్ప్రవర్తనలను అరికట్టడంలో భాగస్వామిగా ఉండాలి. ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు తమ పరిధిలో ఇలాంటి కేసులు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం సామాజిక బాధ్యతగా ఇది ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామస్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1 గంట నుండి 3.30 గంటల వరకు కొనసాగగా, సుమారు 70 మంది ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలతో పాటుగా హెల్త్ సూపర్ వైజర్ లు రూతమ్మ, లచ్చులు, హెల్త్ అసిస్టెంట్ వీరారెడ్డి, సంతోష్, నాగయ్య, మోసీన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీహార్‌లోనూ ఉచిత పథకాల వెల్లువ

**సంక్రాంతి కానుకగా మహిళల ఖాతాల్లో 30వేలు జమ**
**మద్దతు ధరలకు అదనంగా 300,400 చెల్లింపులు**
**సొంతూరికి 70 కి.మీ దూరంలోనే ఉద్యోగుల బదిలీలు**
**మీడియా సమావేశంలో ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్**

**పాట్నా,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

బీహార్ ఎన్నికల తరుణంలో ఆర్‌జెడి నేత, మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలో నిలిచిన తేజస్వియాదవ్ ప్రజలకు వరాల జల్లు కురిపించారు. ముఖ్యంగా రైతులు పండించిన వరి గోధుమలకు ఎంఎస్‌పి ధర కంటే అదనపంగా క్వింటాలకు రూ. 300, 400 చొప్పున చెల్లించనున్నట్లు హామినిచ్చారు. మహిళల బ్యాంకు ఖాతాలో 30 వేల చొప్పున జమ చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులైన పోలీసులు, టీచర్లు, ఆరోగ్య కార్యక్తల బదిలీలు వారి సొంత ఇంటికి 70 కిలోమీటర్లలోపే బదిలీలు ఉంటాయని ప్రకటించారు. ఇప్పటికే ఇంటికో ఉద్యోగం ప్రకటించిన తేజస్వీ ఎన్‌డిఎ కూటమిని దెబ్బతీసేందుకు అలవికాని హామీలు ఇస్తున్నారు. తాజాగా బిహార్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కీలక హామీ ప్రకటించారు. మంగళవారం తేజస్వియాదవ్ పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇండియా కూటమి బిహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన వెంటనే 'మై-బహిన్ మాన్ యోజన'ను ప్రారంభిస్తామన్నారు. ఇందులోభాగంగా జనవరి 14న సంక్రాంతి రోజున రాష్ట్రంలోని మహిళలకు ఏడాదికి రూ.30వేలు కానుకగా అందచేస్తామని వెల్లడించారు. ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం ఇటీవల అక్కడి మహిళలకు నవరాత్రి కానుకగా ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసిన నేపథ్యంలో తేజస్వీ ఈ ప్రకటన చేశారు. గత వారం ప్రతిపక్షాలు విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రకారం.. డిసెంబర్ 1 నుంచి మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంగా రాబోయే ఐదేళ్లు ఒక్కో సంవత్సరానికి మొత్తం రూ.30,000 ఇస్తామని తేజస్వీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ఏడాదికి గాను మహిళలకు రూ.30వేలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిహార్ మహిళల కోరిక మేరకు ఏడాదికి చెల్లించే మొత్తం రూ.30 వేలను జనవరి 14న వారి ఖాతాలకు బదిలీ చేస్తామని తేజస్వీ తెలిపారు. కనీస మద్దతు ధర (ఓ÷ూఖ)తో పాటు బోనస్‌గా రైతులకు క్వింటాలు వరికి రూ.300, గోధుమలకు రూ.400 చెల్లిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు వంటి అన్నిరకాల ప్రభుత్వ సిబ్బందికి వారి సొంత జిల్లాల నుంచి 70 కిలోమీటర్ల పరిధిలో నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా బిహార్ ఎన్నికల నేపథ్యంలో విపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ ఇటీవల 'తేజస్వీ ప్రతిజ్ఞా ప్రణ్' పేరుతో తమ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. అందులో తాము అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ తదితర హామీలను అమలు చేస్తామని పేర్కొంది.. రైతులకు నీటి పారుదల కోసం ఉచిత విద్యుత్ అందిస్తాము. మై బహీన్ మాన్ యోజన పథకం కింద మహిళల బ్యాంకు ఖాతాల్లో జనవరి 14వ తేదీకల్లా రూ. 30,000లు జమ చేస్తాం. ఇది సంవత్సరం మొత్తానికి వర్తిస్తుంది. నూతన సంవత్సరం, మకర సంక్రాంతి పండుగల సందర్భంగా ముందుగానే నగదును జమ చేస్తాం. నిత్యవసర ధరలు పెరిగిన ఈ సమయంలో.. ఈ డబ్బుతో వారికి కొంత ఆర్థిక ఉపశమనం లభిస్తుంది. రాష్ట్రంలోని మా తల్లులు, సోదరీమణుల డిమాండ్ల మేరకే మా ప్రభుత్వం ఏర్పడుతుంది' అని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి మహాగట్బంధన్ కట్టుబడి ఉందని తేజస్వి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తల బదిలీలు వారి ఇంటి నుండి 70 కిలోమీటర్ల లోపే వారి బదిలీలు చేస్తాము. బదిలీల పోస్టింగ్‌లో కచ్చితంగా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాము. దీన్నే మ్యానిఫెస్టోలో కూడా ప్రస్తావించాము అని తేజస్వి అన్నారు.

# యధావిధిగా జెఎన్‌టియూ ఫార్మసీ పరీక్షలు

**హైదరాబాద్,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

ఫీజు రియింబర్స్‌మెంట్ నిధుల కోసం ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు చేపట్టిన బంద్ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ కీలక ప్రకటన చేసింది. మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సిన బీ ఫార్మసీ ఫస్టియర్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని వీసీ కే వెంకటేశ్వర్ రావు ప్రకటించారు. ఉదయం ప్రారంభం కావాల్సిన ఎగ్జామ్స్ కొనసాగుతున్నాయని తెలిపారు. తదుపరి ఎగ్జామ్స్ కూడా నిర్వహిస్తామన్నారు. రూ. 10 వేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉండగా, ప్రస్తుతం రూ 5 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఓయూ హాస్టల్‌లో కల్తీ ఆహారం

**గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థుల ఆందోళన**

**హైదరాబాద్,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ ఆహారం పెడుతున్నారని ఓయూ విద్యార్థులు నిరసన చేపట్టారు. దీంతో ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థులు నిరసన దిగారు. ఆహారం బాగాలేదని, నాణ్యత పెంచాలని కాంట్రాక్టర్‌కు విద్యార్థులు సూచించారు. కల్తీ ఆహారం తిని అనారోగ్యానికి గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు, ఓయూ అధికారులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఓయూ ప్రధాన రహదారిపై భోజనంతో కూడి పాత్రలతో నిరసనకు దిగారు. ఆహారం బాగాలేదని చెప్తే.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని విద్యార్థులు పేర్కొన్నారు. నాణ్యత లేని కల్తీ ఆహారాన్ని పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం






**తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయం ప్రారంభం**
**ఫేక్ వీడియోలు సృష్టిస్తే కేసులు తప్పవన్న అనిత**

**అమరావతి,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

రైతుల త్యాగంతోనే రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను దీటుగా ఎదుర్కొంటాం. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం. పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం. 6100 పోస్టులను భర్తీ చేస్తున్నాం అని అనిత అన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సబ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# హిందూపురంలో వందేభారత్ స్టాప్

**వెల్లడించిన ఎంపి బికె పార్థసారథి**

**హిందూపురం,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

వందే భారత్ రైలు పది రోజుల్లోపు హిందూపురంలో ఆగుతుందని ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. హిందూపురానికి వచ్చిన ఆయన విలేకరలుతో మాట్లాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, తాను రైల్వేశాఖ సహాయమంత్రి సోమన్నతో మాట్లాడామని తెలిపారు. హిందూపురంలో వందే భారత్ రైలును ఆపేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని అన్నారు. రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు. బళ్లారి నుంచి మడకశిర మీదుగా రైల్వే ట్రాక్ పనులు వేగంగా సాగుతాయని అన్నారు. చాకర్లపల్లి రైల్వే గేటువద్ద ÷÷-ల ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, దీనికి రూ.29 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఏడాదిలోపే పనులు పూర్తవుతాయని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, రూ.92 కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, పార్టీ కన్వీనర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్, చంద్రమోహన్, పట్టణాధ్యక్షులు వెంకటేశ్, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారును ఢీకొన్న ట్రక్కు..ఆరుగురు దుర్మరణం**

**లక్నో,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

ఉత్తరప్రదేశ్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బారాబంకిలోని దేవా- ఫతేపూర్ రహదారిపై ట్రక్కు కారును బలంగా ఢకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి బారాబంకి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అర్పిత్ విజయవర్గియ తెలిపిన వివరాల ప్రకారం.. ఎనిమిది మందితో వెళుతున్న కారును దేవా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ట్రక్కు బలంగా ఢకొ?ట్టింది. దీంతో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఆరుగురు మృతి చెందారు. మెరుగైన చికిత్స కోసం ఇద్దరినీ వేరే ఆసుపత్రికి తరలించాము. కారు, ట్రక్కు రెండు వాహనాలు వ్యతిరేక దిశలో వస్తున్నాయి. అందువల్లే ఈ ప్రమాదం జరిగింది అని ఆయన అన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని టీచర్‌కు గాయాలు

**అల్లూరి,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

మక్కువ మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద సాలూరు నుండి వయా మామిడిపల్లి మీదుగా దుగ్గేరు వెళ్లేందుకు వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మక్కువ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆకుల తవిటి నాయుడు గాయపడ్డారు. మంగళవారం తవిటి నాయుడు మధ్యాహ్నం ఇంటికి సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చి తిరిగి వెళుతుండగా, అదే సమయంలో దుగ్గేరు వెళ్లేందుకు మక్కువ ప్రధాన రహదారి వద్ద డ్రైవర్ బస్సును టర్న్ తీసుకోను సందర్భంలో అతనిని ఢకొన్నట్లు తెలుస్తుంది. కవిటి నాయుడు కాలుకు తీవ్ర గాయం కావడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించిన ట్లు సమాచారం. పోలీసులు దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వర్షం

**అకాల వర్షంతో తడిసిపోయిన పత్తి, వరిధాన్యం**
**హైదరాబాద్‌లో పలుచోట్ల కురిసిన వర్షం**

**హైదరాబాద్/వరంగల్,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచికొట్టాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్ - మల్కాజిగిరి, యాదాద్రి - భోంగీర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుచోట్ల జల్లులు కురిసాయి. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కుస్తాయనివాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లిడించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో భారీ వాన కురుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం భారీ వర్షం పడింది. సుమారు అరగంటపాటు ఈదురు గాలులతో కూడిన వాన కుండపోతగా కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. ఇక నల్లగొండ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. అరేబియా సముద్రం నుంచి తెలంగాణ వైపు తేమ గాలులు వీస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం నుంచి పొడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

# విజయగరంలో స్వల్ప ప్రకంపనలు

**విజయనగరం,నవంబర్4(జై భీమ్ న్యూస్):**

విజయనగరం పట్టణ, మండల పరిధిలో మంగళవారం వేకువజామున 4 గంటల 19 నిమిషాల సమయంలో భూమి కొన్ని సెకండ్ల పాటు కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఆ సమయంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విజయనగరం పట్టణ ప్రాంతం ఆర్ఎంబి జంక్షన్ , కేఎల్ పురం, టౌన్ లో మరికొన్ని ప్రాంతాల్లోను, విజయనగరం మండల పరిధిలో ముడుదాం, అంబటి వలస , చెల్లూరు మరికొన్ని గ్రామాల్లో కూడా భూమి కనిపించినట్లు ప్రజలు తెలిపిన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

**54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం**

**దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది**

**149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం**

**అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ది పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదస్థలిని సందర్శించిన డిజిపి

**టిప్పర్ వేగంతోనే బస్సుకు ప్రమాదం**

**టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాద కారణం**

**దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జా గూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెల్లడవుతాయని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. టిప్పర్ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక రోడ్డు ప్రమాదానికి గురైన టిప్పర్ కండిషన్‌ను మెకానిక్ ద్వారా పరిశీలిస్తున్నా మన్నారు. దాదాపు 40 మీటర్లు టిప్పర్ లాక్కెళ్లడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగిందని వివరించారు. ఈ ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో రైట్ సైడ్ కూర్చున్న వారు చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అయితే రోడ్డు మలుపు ఉంది కానీ.. అది యాక్సిడెంట్ అయ్యేంత తీవ్రంగా లేదన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన టిప్పర్ లారీ ఓనర్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ పరంగా చూడకూడదని.. ఇది అందరి బాధ్యతగా చూడాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల కారణంగానే మరణిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్డు మీద డ్రైవ్ చేసే వారు డిఫెన్స్ కండిషన్‌ను అంచనా వేసుకొని డ్రైవ్ చేయాల్సి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై వచ్చే నెల నుంచి అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదాన్ని చేవెళ్ల ఏసీపీ విచారణ అధికారగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన అన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

**సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు**

**కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు**

**హైదరాబాద్,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో చాలా అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగాయి. కాలేజీల బంద్ కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందించకుండా ఆందోళనలకు దిగింది.

## చిన్నారిపై డ్యాన్స్ మాస్టార్ అసభ్య ప్రవర్తన

**పోలీసులకు ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు**

**హైదరాబాద్,నవంబర్ 4(జై భీమ్ న్యూస్) :**

నగరంలోని బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. గత రెండు నెలలుగా తన వద్ద డ్యాన్స్ నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరూ లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్యాన్స్ స్కూల్‌కు వెళ్లనని మారాం చేస్తుండటంతో.. చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకువచ్చింది. జ్ఞానేశ్వర్.. స్టూడియోలో చిన్నారిపై లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను రిమాండ్‌కు తరలించడంతోపాటు స్టూడియోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాలలోనే చిన్నారులకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎదురెదురుగా ఢీకొన్న ప్యాసింజర్ గూడ్స్ రైలు

**రాయపూర్,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

ఛత్తీస్‌గఢ్‌లో రెండు రైళ్లు ఢీకొన్నాయి. మంగళవారం బిలాస్‌పూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు మృతి చెందినట్లు తెలుస్తోంది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో లాల్‌ఖదాన్ ప్రాంతంలో మెము ప్యాసింజర్-గూడ్స్ రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దాంతో పలు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంతో బిలాస్‌పుర్-హావ్‌డా లైన్ మార్గంలో రైళ్లరాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడింది. దాంతో పలు సర్వీసులను రద్దు చేశారు. మరికొన్నింటిని దారిమళ్లించారు. ఈ ఘటన వల్ల ఆ మార్గంలో ఎలక్ట్రిక్ వైర్లు, సిగ్నల్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయచర్యలు చేపట్టారు. వైద్య సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకున్నారు. దెబ్బతిన్న కోచ్‌లను పట్టాల నుంచి తొలగిస్తున్నారు.

## బెంగాల్లో సర్‌కు వ్యతిరేకంగా మమత గళం

**కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహణ**

**ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం**

**కోల్‌కతా,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారంనాడు విరుచుకుపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ బెంగాలీ మాట్లాడే పౌరులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన 'నిశ్శబ్ద రిగ్గింగ్' అని ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మంగళవారనాడు కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీని మమత ముందుండి నడిపించారు. ఆమె మేనల్లుడు, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అభిషేక్ బెనర్జీ కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ టైమ్‌లైన్ పెట్టుకుని మరీ ఇంత హడావిడిగా ఎస్ఐఆర్ నిర్వహించడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. బెంగాల్‌లో 2022లో ఓటర్ రివిజన్ జరిగిందని, అందుకు రెండేళ్లు పట్టిందని అన్నారు. ఇప్పుడు ఎస్ఐఆర్ ప్రక్రియ నెలరోజుల్లోనే పూర్తిచేయాలనుకుంటున్నారని అన్నారు. ఈసీ పారదర్శకత్వను ప్రశ్నిస్తూ... బిహార్ ఎస్ఐఆర్‌లో ఎంతమంది రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను గుర్తించారో చెప్పాలన్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల జాబితా నుంచి అర్హులైన ఒక్క ఓటరును తొలగించినా బీజేపీ ప్రభుత్వ పతనాన్ని తమ పార్టీ చూస్తుందని మమత హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్‌తో కేంద్రం కుమ్మక్కై ఎస్ఐఆర్ ప్రక్రియను ఒక ఉపకరణంగా వాడుకుంటోందని విమర్శించారు. హిందీ, పంజాబీ మాట్లాడే వాళ్లు ఎలా పాకిస్థానీయులు కాదో బంగ్లా మాట్లాడే వాళ్లు బంగ్లాదేశీయులు కాదని మమత అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్లను బీజేపీ భయపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఈ భయాలతోనే ఇప్పటికే ఏడుగురు ప్రాణాలు తీసుకున్నారని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ అన్నారు. లీగల్ ఓటర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తే ఢిల్లీలో మెగా నిరసనకు మద్దతుదారులంతా సిద్ధంతా ఉండాలని కోరారు. కాగా, టీఎంసీ నిరసనలపై బీజేపీ మండిపడింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీ ఇదని ఆక్షేపణ తెలిపింది. అక్రమ వలసదారులను తమ ఓటు బ్యాంకుగా చేసుకున్న మమతా బెనర్జీ ఇప్పుడు వారికి రక్షణ కల్పిస్తున్నారని బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ ఆరోపించారు.

## బీహార్ ఎన్నికల్లో వివాదాస్పద వ్యాఖ్యలు

**కేంద్రమంత్రి లలన్ సింగ్ పై కేసు నమోదు**

**పాట్నా,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

బిహార్ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి, జేడీయూ నేత లలన్ సింగ్ పై పాట్నా జిల్లా యంత్రాంగం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. వీడియో నిఘా టీమ్ నుంచి ఫుటేజ్‌ను సమీక్షించిన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, ప్రజాప్రాతినిధ చట్టం కింద లలన్ సింగ్‌పై అధికారులు కేసు నమోదు చేశారు. మొకామా ప్రాంతంలో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ తరఫున లలన్ సింగ్ ఇటీవల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పోలింగ్ రోజున విపక్ష నేతలను ఇళ్ల నుంచి బయటకు రానీయరాదని, ఇళ్లకు తాళాలు వేయాలని సూచించారు. నాయకులను ఓటు వేయకుండా అడ్డుకోవాలని, వాళ్లు ఒకవేళ రచ్చచేస్తే ఓటు వేయడానికి తీసుకు వెళ్లి తిరిగి ఇంటికే పరిమితం చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, కేంద్ర మంత్రి మాట్లాడిన వీడియోను ఆర్జేడీ ప్రతినిధి ప్రియాంక భారతి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎన్నికల కమిషన్‌ను బలహీనపరిచేలా లలన్ సింగ్ చర్యలు ఉన్నాయని, బహిరంగంగా ఓటర్లను కేంద్ర మంత్రి బెదిరిస్తుంటే ఈసీ ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. మొకామాలో ఇటీవల దులార్ చంద్ యాదవ్ అనే జన్‌సురాజ్ కార్యకర్త హత్యకు గురికావడంతో అనంత్ సింగ్‌ను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన బేవుర్ జైలులో ఉన్నారు.

## ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

**జూబ్లీహిల్స్ ప్రచారంలో రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారన్ని ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్‌లో బిజెపికి జనసేన మద్దతు

**హైదరాబాద్,నవంబర్ 4(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి జనసేన పార్టీ అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి లతో హైదరాబాద్‌లోని సాగర్ సొసైటీలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహా ఇరుపార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ భేటీలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని విజయవంతం చేయడానికి జనసేన పార్టీ పూర్తిస్థాయి సహకారం అందించనున్నట్లు శంకర్ గౌడ్ తెలిపారు. రేపు రెండు పార్టీల నాయకులు సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించి, తమ సంయుక్త ప్రచార కార్యాచరణ వివరాలను వెల్లడించనున్నారు. ఈ నిర్ణయం జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

జై భీమ్ POWER OF PEOPLE

# దుల్కర్ సల్మాన్.. కాంత మూవీ



మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ది హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.



## థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.

# పెద్దిలో మోహిత్ చౌహాన్ పాట




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.